TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

సంపుటి : 3 సంచిక : 139 | బుధవారం 13-05-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 8 వెల 3 /-

**విలేఖరులు కావలెను**

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

## సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు

ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే

కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు







రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయాలి.
ఎక్కడ ఆలస్యం జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు.
--- సీఎం రేవంత్ రెడ్డి

- ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే
- అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ
- లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు
- ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. మంగళవారం.. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

2లో

## చమురు సంక్షోభం:

భారత్‌లోనే కాదు అంతటా పొదుపు మంత్రమే!



ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న చమురు సంక్షోభం వేళ పౌరులకు ప్రధాని మోదీ కీలక విజ్ఞప్తి చేశారు. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించాలని; వర్క్‌ఫ్రమ్, ఆన్‌లైన్ సమావేశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనవసర ప్రయాణాలను తగ్గించుకోవాలని సూచించారు. దీంతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. మళ్లీ లాక్‌డౌన్ పరిస్థితులు రాబోతున్నాయా? అంటూ ఊహాగానాలూ మొదలయ్యాయి. వాస్తవానికి ఇప్పటికే పలు దేశాలు ఈ పొదుపు మంత్రాన్ని పాటిస్తున్నాయి. ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ ప్రకారం.. పశ్చిమాసియా ఘర్షణల తర్వాత 40 దేశాలు, యూరోపియన్ కమిషన్ ఇంధన పొదుపు చర్యలను ప్రారంభించాయి.

2లో..

## 'ఏపీ, తెలంగాణ అవసరాల మేరకు కృష్ణా జలాలను వినియోగించుకోవాలి'



2లో..

## షూటింగ్ జరిగే ప్రాంతం పేరు సబ్‌టైటిల్స్‌లో వేయాలి:

కందుల దుర్గేష్



2లో..

హైదరాబాద్, తెలంగాణ
30 మే 2024, గురువారం

రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి కీలక సమావేశం

## బీఆర్ఎస్ ముఖ్యనేతలతో కేసీఆర్ భేటీ

పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రధానంగా దృష్టి



- రాబోయే ఎన్నికలకు సిద్ధతపై సమీక్ష
- నియోజకవర్గాల వారీగా బలోపేతానికి దిశానిర్దేశం
- కొత్త నాయకత్వానికి అవకాశాల కల్పన
- కార్యకర్తల్లో జోష్ నింపాలని కేసీఆర్ పిలుపు

"పార్టీ బలోపేతమే మన లక్ష్యం.
ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేసి భవిష్యత్తు రాజకీయాలకు ముందుకు సాగాలి."
--- కేసీఆర్



ఎర్రవల్లి రైతు కుటుంబ నివాసంలో సమావేశమైన బీఆర్ఎస్ ముఖ్యనేతలు

**సంస్థాగత నిర్మాణంపై ప్రాధాన్యం**

పార్టీ నియోజకవర్గ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని కేసీఆర్ సూచించారు. పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపాలని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు.

**సమావేశంలో పాల్గొన్న ముఖ్యులు**

హరీష్ రావు, కేటీఆర్, జగదీష్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డి, బాల్క సుమన్, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితర ముఖ్య నేతలు సమావేశంలో పాల్గొన్నారు.

2లో

## జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

- రెండోవిడతపై 21న కేబినేట్‌లో ఖరారు చేస్తాం
- స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ ఇళ్లు పంపిణీ
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి




2లో..

## ప్రతి నియోజకవర్గంలో 25కిపైగా ఆలయాల నిర్మాణం:



2లో..

కామన్ గుడ్ ఫండ్ (సీజీఎఫ్) కింద రాష్ట్రంలో 706 ఆలయాలు మంజూరైనట్లు ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.

## కొత్తగా 5 ఫైర్ స్టేషన్ల ఏర్పాటు

- దశలవారిగా 1275 ఖాళీల భర్తీ
- పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యం
- అధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత

రాష్ట్రంలో అగ్నిమాపక సేవల సామర్థ్యాన్ని మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా కొత్తగా 5 ఫైర్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని, దశలవారిగా 1275 ఖాళీలను భర్తీ చేయాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు.



అధికారులతో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత

**హోంమంత్రి కీలక వ్యాఖ్యలు**

- రాష్ట్రంలో కీలక ప్రాంతాల్లో 5 కొత్త ఫైర్ స్టేషన్ల ఏర్పాటు
- ఖాళీగా ఉన్న 1275 పోస్టులను దశలవారిగా భర్తీ
- పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో సహకారం



అగ్నిమాపక సేవల బలోపేతానికి కీలక నిర్ణయాలు:

2లో..

## రైతులు పీఆర్ 126, 1010 రకాలు సాగు చేయొద్దు: మంత్రి నాదెండ్ల

విజయవాడ: రైతులు వచ్చే సీజన్‌లో వరిలో పీఆర్ 126, 1010 రకాలను సాగు చేయొద్దని రైతులకు ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. సాధారణంగా నూకల శాతం 25 శాతం లోపు ఉండాలని.. ఈ 2 రకాల్లో 56 శాతానికి మించి వస్తున్నట్లు తేలిందన్నారు. దీంతో కొనుగోలులో రైతులు, మిల్లర్లకు ఇబ్బందులు వస్తున్నాయని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.



2లో..

## నీట్ రద్దు..

విద్యార్థులకు శాపంగా ఎన్డీఏ వైఫల్యం: కేటీఆర్



హైదరాబాద్: ప్రశ్నాపత్రం లీక్‌తో నీట్ పరీక్ష రద్దు కావడం కేంద్రానికి సిగ్గుచేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఖు=) విమర్శించారు. ఎన్డీఏ వైఫల్యం విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. ఏకంగా వందకు పైగా ప్రశ్నలు పరీక్షకు ముందురోజే లీక్ అయ్యాయని.. కష్టపడి చదివిన విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని ఆక్షేపించారు. 2024లోనూ ప్రశ్నాపత్రం లీకైందన్నారు. ఎన్డీయే ప్రభుత్వ వైఫల్యం వల్లే మరోసారి అలాంటి పరిస్థితి వచ్చిందన్నారు.

## పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది

పొన్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్న పిసిసి చీఫ్

తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు.




మంగళవారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు. పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు.

2లో..

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక
బుధవారం 13-05-2026

# ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

- అవసరమైతే అన్ని ప్రైవేట్ గోదాములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి
- హమాలీల కొరత రాకుండా చూడాలి
- సీఎం రేవంత్ రెడ్డి
- మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్




రాజన్న సిరిసిల్ల, మే-12 ప్రజా దివాస్

ధాన్యం, మొక్కజొన్న పంట కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల పై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దానసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, అవసరమైన అన్ని చట్టాలను వినియోగించి నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీలు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు, రవాణా శాఖ అధికారులు కొనుగోలు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించు కునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, అవసరమైన పోలీసు సహకారం తీసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రైతులకు కోతలు జరుగుతున్నాయని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని సీఎం స్పష్టం చేశారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి రైస్ మిల్లుకు కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం సమర్థవంతమైన అధికారిని నియమించాలని, ఆయా అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపించాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి వచ్చే ప్రతికూల వార్తలకు రిజాయిండర్లు క్రమం తప్పకుండా మీడియాకు పంపించాలని సూచించారు. ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. కొనుగోళ్ల అంశాన్ని తేలికగా తీసుకునే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద 11 లక్షల 52 వేల టన్నుల ధాన్యం పెండింగ్‌లో ఉందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు రూ. 3,873 కోట్లను బ్యాంకుల ద్వారా విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.

జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగి, ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం రాష్ట్ర మంత్రివర్గం రూ. 4,178 కోట్లను ఆమోదించిందని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరగగా, ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ వ్యాపారులు కూడా అధిక ధరలకు మరో 6 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల నిల్వ అవసరం ఉండగా ఇప్పటికే 10 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు. అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచామని, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా సరఫరాలో కొంత అంతరాయం ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే డీబీటీ ద్వారా చెల్లింపులు చేస్తున్నామని పేర్కొన్నారు. హమాలీ చార్జీలను ఒక్కో సంచికి రూ. 8.50కు పెంచినట్లు చెప్పారు. అవసరమైన రవాణా వాహనాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీసీఎస్ఓ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో గంగాధర సబ్ రిజిస్ట్రార్: అక్రమ వసూళ్ల కేసులో అరెస్ట్

- యూపీఐ ద్వారా లంచాల వసూలు.. ఏసీబీ చిక్కిన సబ్ రిజిస్ట్రార్ కిరణ్ కుమార్!

గంగాధర మండలం/ప్రజాదివాస్ మే 12

గతంలో పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన అక్రమ వసూళ్ల వ్యవహారంలో కరీంనగర్ జిల్లా గంగాధర ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్ మందా కిరణ్ కుమార్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అరెస్ట్ చేశారు. 2025 నవంబర్‌లో పెద్దపల్లి కార్యాలయంలో ఏసీబీ నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో వెలుగుచూసిన అక్రమాల ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నారు. అప్పట్లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కిరణ్ కుమార్, తన ప్రైవేట్ అసిస్టెంట్ రత్న కుమార్ (బిట్టు) ద్వారా రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారి నుండి భారీగా లంచాలు వసూలు చేసినట్లు



అధికారులు నిర్ధారించారు. కేవలం 15 రోజుల వ్యవధిలోనే సుమారు లక్షా ఆరు వేల రూపాయలకు పైగా నగదును యూపీఐ (ఫ్రా×) ద్వారా అక్రమంగా స్వీకరించినట్లు సాక్ష్యాధారాలు లభించాయి. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, అధికారిక హోదాను అడ్డం పెట్టుకుని అక్రమ లబ్ధి పొందినందుకు గాను ఆయనపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో నిజామాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం మధ్యాహ్నం ఏసీబీ బృందం కిరణ్ కుమార్‌ను అదుపులోకి తీసుకుంది. నిందితుడిని కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరుస్తామని, కేసు దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ కు నిత్యవసర సరుకులు అందించిన

వడ్డెర సంఘం మండల అధ్యక్షులు ఒల్లెపు చందు





ముస్తాబాద్ / మే 12 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ కు 7000 ఏడు వేల రూపాయల విలువగల నిత్యవసర వస్తువులు నూనెలు పప్పులు 3000 వేల రూపాయలు నగదు అన్నపూర్ణ ఫౌండేషన్ కు అందించిన ముస్తాబాద్ మండల వడ్డెర సంఘం అధ్యక్షులు ఓల్లెపు చందు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకలితో అలమటించే వృద్ధుల కొరకు ప్రతిరోజు అన్న ప్రసన్న అందిస్తూ వృద్ధుల సంక్షేమం కృషి చేస్తున్న అన్నపూర్ణ ఫౌండేషన్ కు ఎల్లవేళలా అండగా ఉండాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మెంగని మనోహర్,మాజీ ఉప సర్పంచ్ వార్డు మెంబర్ శాడా శ్రీనివాస్, మాజీ ఏఎంసి డైరెక్టర్ కోలా పర్శరాములు గౌడ్,ఒలేపు రవి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ సభ్యులు కుర్ర సావిత్రి, బొప్ప విజయ లక్ష్మి, స్వరూప విజయ,బొప్ప పద్మాలత లు దాతలకు అభినందనలు తెలిపారు

# బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.

- పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా.

వేములవాడ/ప్రజాదివాస్ మే 12

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.మంగళవారం రోజున వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించి ,కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించకుండా, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి,చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లపై,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిఘాను కఠినతరం చేసి,వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ సమగ్ర భద్రతను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు.



స్టేషన్ పరిధిలో తరచూ వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,వాహనదారులుకు హెల్మెట్,సిట్‌బెల్ట్ వినియోగం,మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలు, మైనర్ డ్రైవింగ్ లపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.ప్రజలకు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరిస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను, వ్యాపారస్తులను, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు అరికట్టేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు,సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ వెంకట్రాజం,సిబ్బంది ఉన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశాలకు విద్యార్థుల ఎంపిక



రాజన్న సిరిసిల్ల, మే 12: ప్రజా దివాస్

2026-27 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ పథకంలో భాగంగా పాఠశాలల్లో ప్రవేశాల కోసం మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన డ్రా పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేశారు. 3వ, 5వ, 8వ తరగతులలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన పరిశీలించి, గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ కేటగిరీలో సీట్లకు తల్లిదండ్రుల సమక్షంలో డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా 3వ తరగతికి ముగ్గురు అబ్బాయిలు, ఒక అమ్మాయి, 5వ తరగతికి ఒక అబ్బాయి, ఒక అమ్మాయి, 8వ తరగతికి ఒక అబ్బాయిని ఎంపిక చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు త్వరలో కౌన్సిలింగ్ నిర్వహించి, సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించిన అనంతరం ప్రవేశాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి సంగీత, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ల వేగవంతంపై ప్రత్యేక దృష్టి

**అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలతో సమస్యల పరిష్కారం**

రాజన్న సిరిసిల్ల, మే 12: ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, ప్యాక్స్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించడానికి, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు, జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఇతర సిబ్బంది తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచనలు చేస్తూ, కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రైతుల నుండి తూకం వేసి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు వాహనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి షర్ఫుద్దీన్, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి, నూకలమర్రి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి లక్ష్మీరాజం మంగళవారం తనిఖీ చేశారు. అలాగే మిగతా మండలాల ప్రత్యేక అధికారులు, మండలాల తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నారు.

# నామపూర్ లో టీబి ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమం

ముస్తాబాద్/ మే 12 ప్రజా దివాస్



ప్రజాపాలన ప్రగతిప్రణాళిక లో భాగంగా ఈరోజు మండలం ముస్తాబాద్ , నామాపూర్ గ్రామంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రోగ్రాం హైరిస్క్ గ్రామాలలో ఎక్స్రే రే కార్యక్రమం జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ మరియు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత ఆదేశాల మేరకు పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్. ఆఫీజ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈరోజు తేది 12-05-2026, 94 మంది హైరిస్క్ వాళ్లకి ఎక్స్రే రే తీయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నామాపూర్ సర్పంచ్ మాదాసు అనిల్ మరియు ఉపసర్పంచ్ తాడేపు కొమురయ్య మరియు హెచ్ ఎస్ ప్రసాద్ టీబి సూపర్వైసర్స్ మహిపాల్ మరియు జేత్య మరియు ఎం ఎల్ హెచ్ పి లు సిహెచ్ రజిత, ప్రవళిక, ఎక్స్రే రే టెక్నీషియన్ బాలు, మరియు ఏఎన్ఎంలు జలేంద్ర దేవలక్ష్మి ఆశా వర్కర్స్ పాల్గొనడం జరిగింది

# ఫోక్సో కేసు నిందితుడు బండి భగీరథ ను కాపాడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వమే...?

**- పుట్టుక గురించి మాట్లాడే కేంద్రమంత్రి బండి సంజయ్ కు... కుమారున్ని ఎలా పెంచాలో తెలీదా....?**

**- కాంగ్రెస్, బీజేపీ పార్టీల దోస్తీ తో... ఫోక్సో నిందితుడుని కాపాడుతుంది కాంగ్రెస్ సర్కార్ ..**

**- మీడియా సమావేశంలో మాట్లాడిన వేములవాడ బిఆర్ఎస్ నేతలు...**

వేములవాడ/ప్రజాదివాస్ మే 12

కాంగ్రెస్ పార్టీ మహిళా మంత్రులు, బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ ఫోక్సో కేసు వ్యవహారంలో మౌనం ఎందుకు పాటిస్తున్నారో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని వేములవాడ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి అన్నారు. మహిళలే టార్గెట్ గా దాడులకు పాల్పడుతున్న బండి భగీరథును అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.వేములవాడ పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు నివాసంలో పార్టీ కౌన్సిలర్లు, నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడంపై తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ పార్టీల దోస్తానా బయటపడిందన్నారు. ఫోక్సో కేసు వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర మంత్రి బండి సంజయ్, కుమారుడిని కాపాడుతుందని ఆరోపించారు. మహిళలే టార్గెట్ గా బండి భగీరథ ప్రవర్తనలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు. పుట్టుకల గురించి మాట్లాడే బండి సంజయ్ తన కుమారుడిని మాత్రం వక్ర బుద్ధితో పెంచారని, కనీసం చేసిన తప్పుని, తప్పుగా ఒప్పుకోకుండా కొడుకును కాపాడే ప్రయత్నం చేస్తున్నాడన్నారు.మంత్రి కొండా సురేఖ, సీతక్కలు. ఫోక్సో నిందితుడు బండి భగీరథ విషయంలో మౌనం ఎందుకు పాటిస్తున్నారో ప్రజలకు తెలుసని, మైనర్ ఆడబిడ్డకు అన్యాయం జరుగుతే స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు.బండి భగీరథ దేశం నుంచి పారిపోకుండా లుక్ ఔట్ నోటీసులు



జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు రామతీర్థపు మాధవి, వెంగళ అనిత, మహిళా నాయకురాలు జంగిటి శ్రీనిధి, మామిండ్ల జమున, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, సిరిగిరి చందు, మారం కుమార్, గోలి మహేష్, కొండ కనుకయ్య, నీలం శేఖర్, అంజద్ పాషా, లైసెట్టి మల్లేశం, గూడూరు మధు, ఉల్లెందుల హనుమంతు, నిమ్మశెట్టి రాజు, గోసుకుల నరసయ్య, సంజీవ్, మంత సందీప్, సత్తిరెడ్డి, రాపెల్లి రాంబాబు, మామిండ్ల కనకయ్య, పెద్ది రాజు, రఫిక్, అసద్, షాహిద్, పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# తుది దశలో ఉన్న భవనాలు, పనులు వేగంగా పూర్తి చేయాలి

**- పూర్తి అయిన పనులను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి**

**- విద్యాశాఖ వారోత్సవాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలి**

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- పీఎంశ్రీ, ఏఏపీసీ పనులు, అంగన్వాడి కేంద్రాలు, టాయిలెట్ల తదితర నిర్మాణాలపై టీజీఈ డబ్ల్యూఐడీసీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమీక్ష**

రాజన్న సిరిసిల్ల, మే -12 ప్రజా దివాస్

టీజీఈడబ్ల్యూఐడీసీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టి తుది దశలో ఉన్న భవనాలు, పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు (ఏఏపీసీ), నాబార్డ్, ఎన్ఆర్ఈజీఎస్, సమగ్ర శిక్ష కింద జిల్లాలోని వివిధ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ భవనాలు, అలాగే అదనపు తరగతి గదులు, ఇంకుడు గుంతలు, మేజర్, మైనర్ మరమ్మత్తు పనులు అంగన్వాడి కేంద్రాలు, టాయిలెట్ల నిర్మాణాలపై



టీజీఈ డబ్ల్యూఐడీసీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, జిల్లా విద్యాధికారి, ఆయా శాఖల ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మండలాల వారీగా చేపట్టిన పనులు, పురోగతిపై ఆయా మండల విద్యాధికారులు, ఏఈలతో సుదీర్ఘ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కింద విద్యాశాఖ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం ఘనంగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు ఆయా కార్యక్రమాల్లో జిల్లా విద్యాధికారి, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. టీజీఈడబ్ల్యూఐడీసీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టి పూర్తయిన అదనపు తరగతి భవనాలు, ఇంకుడు గుంతలు, మేజర్ మైనర్ పనులు జిల్లాలో 21 పూర్తి అయ్యాయని, వాటిని ఈ విద్యా శాఖ వారోత్సవాల్లో పండుగ వాతావరణంలో ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే నూతన భవనాలు, పనులకు శంకుస్థాపన చేయాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలు, టాయిలెట్లు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని, అన్ని సౌకర్యాలు పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖ అధికారులు సంయుక్తంగా పనులు తనిఖీ చేయాలని సూచించారు. ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేసి.. రానున్న విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.సమీక్షలో పంచాయతీ రాజ్ ఎస్ఈ గిరీష్ బాబు, టీజీఈ డబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆదేశాలతో పెండింగ్ కుల సంఘ భవన నిర్మాణాలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**- భవన నిర్మాణాల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు: పుల్కం రాజు**

**- ప్రభుత్వ భవనాలు ప్రజలకు, ఆయా వర్గాల అభివృద్ధికి చిహ్నాలు**

**- నిలిచిపోయిన భవన నిర్మాణ పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలి**

వేములవాడ/ప్రజాదివాస్ మే 12

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలోని వివిధ వార్డులలో పెండింగ్‌లో ఉన్న కుల సంఘాల భవన నిర్మాణ పనులను వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయా భవన నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ ఏఈ అనన్యలతో కలిసి పర్యటించిన చైర్మన్, నిర్మాణంలో ఉన్న భవనాల నాణ్యత విషయంలో



ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. చాలా కాలంగా నిలిచిపోయిన భవన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, ఆయా కుల సంఘాలకు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నిధుల కొరత లేకుండా చూస్తున్నామని, ఏవైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ అధికారులు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు



పర్యవేక్షించాలని, కాంట్రాక్టర్లు నిర్దేశించిన గడువులోగా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ భవనాలు ప్రజలకు, ఆయా వర్గాల అభివృద్ధికి చిహ్నాలని, అందుకే వీటి నిర్మాణంలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి కమిషనర్ సంపత్ రెడ్డి, ఏ.ఈ అనన్య, కౌన్సిలర్లు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

TGTEL/25/A0827
ప్రజా దివాస్
తెలుగు దినపత్రిక



# కన్నుల పండుగగా రేణుక ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు

- అతిరథ మహోరధుల హాజరు
- భక్తులతో కిటకిటలాడిన ఆత్మకూర్



మే 12 ప్రజా దివాస్

ఆత్మకూర్ మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ, కంఠమహేశ్వర స్వామి, సురమాంబ, జమదగ్ని, వనమైసమ్మ, గణపతి విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం నిర్వహించిన కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో పాటు ఆధ్యాత్మిక వాతావరణంలో కన్నుల పండుగగా నిలిచాయి.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు, యాగాలు నిర్వహించగా ఆలయ ప్రాంగణం భక్తజనాలతో కిక్కిరిసిపోయింది. గౌడ కులస్తులు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేసి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.భక్తులు ఉమ్మడికాయ కొట్టి, గోనెమెత్తుకొని నీళ్లు ఆరగిస్తూ, కొబ్బరికాయలు, పసుపు, కుంకుమ, అగరబత్తులు, నూతన వస్త్రాలు తీసుకొని మేళతాళాల నడుమ ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు. మహిళలు బోనాలు సమర్పిస్తూ భక్తి పారవశ్యంలో నృత్యాలు చేయగా, యువకులు డప్పు వాయిద్యాలతో ఉత్సాహాన్ని నింపారు.ఈ మహోత్సవానికి కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, బిజెపి పరకాల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ఖాళి ప్రసాద్ ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, లా కాలేజీ ప్రిన్సిపాల్ భూర విద్యాసాగర్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు జగన్ గౌడ్ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగల శ్రీకాంత్ రెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు అతిరథ మహోరధులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు విద్యుత్ దీపాలతో అలంకరించగా, భక్తుల హర హర మహాదేవ శంభో శంకర.. ఓం నమశ్శివాయ.. జై రేణుక ఎల్లమ్మ జై జై రేణుక ఎల్లమ్మ.. జై కంఠమహేశ్వర జైజై కంట మహేశ్వర జైజైధ్వానాలతో ఆత్మకూర్ మండల కేంద్రం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# బోడ సునీతకు పిహెచ్‌డి ప్రదానం

- జె ఎన్ టీ యూ హైదరాబాద్ ...



మే 12 ప్రజా దివాస్

హైదరాబాద్ లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని బోడ సునీతకు ప్రదానం చేశారు. ఆమె "పరిశ్రమ-నిర్దిష్ట ఆక్యుపేషనల్ హెల్త్ అండ్ సేఫ్టీ ఎన్‌హాన్స్‌మెంట్ కోసం డీప్ లెర్నింగ్-బేస్డ్ రికమండర్ ఫ్రేమ్‌వర్క్" అనే అంశంపై డాక్టర్. బి. క్రాంతి కిరణ్ మార్గదర్శకత్వంలో తన పరిశోధనను నిర్వహించారు. బోడ సునీత వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం లింగ్య తండా గ్రామ నివాసి, ఆమె 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు మహబూబాబాద్‌లోని తెలంగాణ ప్రభుత్వ గురుకుల పాతశాలలో చదివి, బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్, వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆమె భారత ప్రభుత్వం నుండి ఎస్ టీ విద్యార్థులకు ఉన్నత విద్య కోసం జాతీయ ఫెలోషిప్‌కు కూడా ఎంపికైంది. ఆమె పరిశోధన పని పారిశ్రామిక భద్రతను మెరుగుపరచడానికి, ప్రమాదాలను నివారించడానికి మరియు కార్మికుల ఆరోగ్యాన్ని రక్షించడానికి మెషిన్ లెర్నింగ్ మరియు డీప్ లెర్నింగ్ వర్తింపజేయడంపై దృష్టి పెడుతుంది.

# ఉత్తమ ప్రిన్సిపాల్ గా ప్రొఫెసర్ మల్లం నవీన్




మే 12 ప్రజా దివాస్

నర్సంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్న ప్రొఫెసర్ మల్లం నవీన్ కు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ .రేవంత్ రెడ్డి చే ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు పొందడం జరిగినది. దీనితోపాటు ప్రశంస పత్రం నగదు లక్ష రూపాయలు జ్ఞాపికను అందజేయడం జరిగినది. ప్రిన్సిపల్ నవీన్ విద్యార్థుల అడ్మిషన్ 100% ప్రభుత్వ కళాశాలలో పూర్తి చేసినందుకు గాను మరియు కళాశాలలో విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన గాను ఈ అవార్డు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా అవార్డు పొందిన నవీన్ మాట్లాడుతూ.. నా మీద నమ్మకంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ యొక్క ఉత్తమ ప్రిన్సిపల్ అవార్డు అనుగుణంగా భవిష్యత్తులో ఇంకా మరింత మెరుగ్గా విద్యార్థులకు సేవలందిస్తానని తెలియ పరిచారు. ఈ అవార్డు రావడంలో నాతోపాటు కళాశాల అభివృద్ధికి పాటుపడిన బోధన మరియు బోధ నేతర సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

- వరి ధాన్యం కొనుగోలు లో పౌర సరఫరాల శాఖ అధికారులు, ×ఖ్రూ, సహకార సంఘాలతో సమన్వయం చేసుకోవాలి .
- వర్షం పడితే రైతులు పెద్ద మొత్తంలో పంట నష్టపోతారు
- ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు.
- రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే కొనుగోలు చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.



మే 12 ప్రజా దివాస్

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లాలో వరి ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను టెలిఫోన్ లో ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోల్లు పై మంత్రి దామోదర్ రాజనర్సింహ సెల్ ఫోన్ లో కలెక్టర్ ప్రతీక్ జైన్ తో చర్చించారు. కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం ను వెంటనే కొనుగోలు చేయాలని మంత్రి దామోదర్ నర్సింహ జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల అధికారులు, ×ఖ్రూ , సహకార సంఘాలతో పాటు రవాణ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని వరి ధాన్యంను శరవేగంగా కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎదురు చూడకుండా చూడాలని మంత్రి కలెక్టర్ ను ఆదేశించారు. వర్షం కురిస్తే రైతులు పెద్ద మొత్తంలో నష్టపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ.

# ఖాదర్ పేటలో భక్తిమయం హనుమాన్ జయంతి వేడుకలు



మే 12 ప్రజా దివాస్

చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన, హనుమాన్ గ్రామ ఉత్సవ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా అభయాంజనేయ స్వామి కి అర్చకులు ఘనంగా అభిషేకాలు హోమం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు నిలుగొండ సూరయ్య కమిటీ సభ్యులు దామరుప్పుల శేఖర్, ఉప సర్పంచ్ చాపల మధు, కూస మధు, తోటకూరి రాజేష్, కూస శ్రీను, కోనుకటి అఖిల్ గ్రామస్తులు కొనకటి మల్లికాంబ, ఉప్పుల స్వరూప, ఏకాంత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 1.4 కేజీల శిశువుకు పునర్జన్మ.. పద్మావతి ఆసుపత్రి వైద్యుల కృషి

14 రోజుల పోరాటం తర్వాత క్షేమంగా డిశ్చార్జ్



వేములవాడ/ప్రజాదివాస్ మే 12

నెలలు నిండకముందే అత్యంత తక్కువ బరువుతో జన్మించిన ఓ పసికందును వేములవాడలోని పద్మావతి తల్లి, పిల్లల ఆసుపత్రి వైద్యులు ప్రాణాపాయం నుంచి తప్పించారు. నల్గొండ జిల్లాకు చెందిన లింగంపల్లి పుష్పలత-భరత్ దంపతులు గర్భధారణ సమయంలో పద్మావతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.అయితే ఎనిమిదో నెల పూర్తికాకముందే పుష్పలతకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ తేజస్విని పర్యవేక్షణలో ఆమెకు సాధారణ ప్రసవం జరగ్గా కేవలం 1.4 కేజీల బరువుతో మగ శిశువు జన్మించాడు. శిశువు ఆరోగ్య పరిస్థితి అత్యంత క్లిష్టంగా ఉండటంతో చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో వెంటనే ఎన్‌ఐసీయూ విభాగంలో చేర్చి చికిత్స ప్రారంభించారు. ఊపిరితిత్తుల సమస్య జాండిస్, సెప్సిస్ వంటి తీవ్రమైన ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్న శిశువుకు నాలుగు రోజుల పాటు నాన్-ఇన్వేసివ్ వెంటిలేషన్ ద్వారా శ్వాస అందిస్తూ ప్రత్యేక వైద్యం అందించారు. వైద్యుల నిరంతర కృషి, పర్యవేక్షణతో 14 రోజుల తర్వాత బాబు పూర్తి ఆరోగ్యవంతుడు కావడంతో మంగళవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ప్రీమెచ్యూర్ శిశువులకు సర్ఫాక్టెంట్, సీపాప్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో మెరుగైన చికిత్స అందిస్తున్నామని తెలిపారు. డాక్టర్ తేజస్విని మాట్లాడుతూ సామాన్యులకు అందుబాటులో ఉండేలా తక్కువ ఖర్చుతోనే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. వేములవాడ పరిసర ప్రాంతాల్లోనే అత్యాధునిక ఎన్‌ఐసీయూ సౌకర్యం ఉండటం వల్ల అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడగలుగుతున్నామని ఆసుపత్రి నిర్వాహకులు రాజేష్ తెలిపారు. తమ బిడ్డకు పునర్జన్మ ప్రసాదించిన వైద్యులకు, ఆసుపత్రి సిబ్బందికి బాబు తండ్రి భరత్ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు సమీక్ష సమావేశం

పేదల సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లక్ష్యం: పుల్కం రాజు

వేములవాడ/ప్రజాదివాస్ మే 12



వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై మంగళవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మరియు ఇంచార్జ్ కమిషనర్ సంపత్ రెడ్డి, వార్డు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఒక గూడు అనేది పేద కుటుంబానికి ఇచ్చే అతిపెద్ద సామాజిక భరోసా అని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులు ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే నిధులు సకాలంలో అందేలా చూడాలని, నిర్మాణ దశల్లో వారికి అవసరమైన సాంకేతిక సలహాలు అందిస్తూ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు అందేలా చూడటమే మన లక్ష్యమని పుల్కం రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ మాలతి, హౌసింగ్ ఏఈ సౌజన్య, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# అవునూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన సర్పంచ్

ముస్తాబాద్ /మే 12 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామంలో ఎంపి నిధులతో ఎం జి ఎన్ ఆర్ ఈ జి.ఎస్ నిధుల ద్వారా మంజూరైన సీ సీ రోడ్డు నిర్మాణ పనులకు ఇందిరమ్మ కాలనీలో గ్రామ సర్పంచ్ నక్కదాసరి రవీందర్ ఆధ్వర్యం లో గ్రామస్తులు మరియు పాలకవర్గ సభ్యులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ లచ్చాలు, కార్యదర్శి బుస మల్లికార్జున,ఉప సర్పంచ్ నక్కల రాజు, వార్డు సభ్యులు, నేరెళ్ళ స్వామి, తోట అంజయ్య, బద్దేపురి శ్రీనివాస్, పశికంటి బాలయ్య గ్రామ ప్రజలు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అటవీ జంతువుల దప్పిక తీర్చేందుకు..

**- ప్రత్యేక ఏర్పాట్లు- బీట్ ఆఫీసర్ రమేష్..**




మే 12 ప్రజా దివాస్

అశ్వాపురం : వేసవిలో అటవీ జంతువుల దాహార్తిని తీర్చేందుకు అశ్వాపురం మండలం లోని తుమ్మలచెరువు బీట్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వన్యప్రాణులు నీరు తాగేందుకు అనుకూలంగా ఉన్న అడవిలోని పలు ప్రాంతాల్లో పెర్కొలేషన్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. వీటిలో వారానికి ఒకసారి ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకొచ్చి నింపుతున్నారు. ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో, నీటి వినియోగం అధికంగా ఉండే ప్రాంతాల్లో నీటిని తరచుగా నింపుతున్నాట్టు అక్కడి బీట్ ఆఫీసర్ రమేష్ తెలిపారు

# విజయవంతంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



మే 12 ప్రజా దివాస్

వ్యవసాయ కళాశాల, అశ్వరావుపేట వారి ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ముచ్చవరం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, డాక్టర్ జె. హేమంత కుమార్, డాక్టర్ టి. శ్రవణ్ కుమార్, వ్యవసాయ అధికారిని ఎం. రూప, సర్పంచి శీలం కోటేశ్వరమ్మ, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రావు, వ్యాసాయ విస్తరణ అధికారి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె. హేమంత కుమార్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా సిఫార్సు చేసిన మేర ఎరువులను వాడాలి అదే విధంగా యూరియాను భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా తగిన మోతాదులో దఫాలుగా కొద్దికొద్దిగా వేసుకోవడం ద్వారా పంట ఏపుగా పెరిగి నాణ్యమైనటువంటి దిగుబడును రావటంతో పాటు, చీడపీడల ఉధృతి కూడా తగ్గి తద్వారా సాగు ఖర్చులు తగ్గించుకోవచ్చు అన్నారు. అదేవిధంగా అవసరమైనటువంటి మేర మాత్రమే రసాయనాలను వాడటం ద్వారా నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు . రైతులు సాగునీటి యాజమాన్యంలో కూడా రైతులు తగిన శ్రద్ధ చూపి నీటిని పొదుపుగా వినియోగించడం ద్వారా భావితరాల భవిష్యత్తు కాపాడిన వారి మీ అవుతాము అన్నారు. అనంతరం శాస్త్రవేత్త డాక్టర్ టి. శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రైతు సోదరులు తమకు కావలసినటువంటి విత్తనాలు, రసాయనాలు కొనుగోలు చేసేటప్పుడు మరియు తమ పంట ఉత్పత్తులను అమ్మేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి అన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో సాగుకు అనువైనటువంటి, మంచి గిరాకీ ఉన్న వరి విత్తన రకాలు మరియు వాటి లక్షణాలను వివరించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారిని ఎం. రూప మాట్లాడుతూ రైతు సోదరులు ఏళ్ల తరబడి ఒకే పంట వేయకుండా కనీసం మూడు సంవత్సరాలకు ఒకసారి పంట మార్పిడి చేయాలి అన్నారు. పంట మార్పిడి వల్ల భూసారం పెరిగి చీడపీడల ఉధృతి తగ్గి దిగుబడులు పెరిగే అవకాశం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు, ముచ్చవరం గ్రామ రైతు సోదరులు మరియు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా పాటిమీద ఆంజనేయస్వామి ఆలయంలో భక్తుల సందడి




మే 12 ప్రజా దివాస్

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని హుజురాబాద్ లోని పాటిమీద శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచే ఆలయ ప్రధాన అర్చకుడు తిరుమలయ్య ఆధ్వర్యంలో మన్యసూక్తాభిషేకం, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అష్టోత్తర శతనామ పూజలు, ఇరుముడి కార్యక్రమాలు, అర్చనలు జరగగా ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, మాజీ కౌన్సిలర్ గందె రాధికా శ్రీనివాస్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు ప్రదీప్, రాహుల్, నందు అయ్యగార్లు, కౌన్సిలర్లు చందమల్ల పుణ్య, బాబు రాజు, రవీందర్ రావు, మనోజ్, మాజీ కౌన్సిలర్ ముత్యం రాజు, కొండ్ర జీవిత, నరేష్ తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు భక్తి వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

# వాకర్స్ ఇంటర్నేషనల్ వరంగల్ జిల్లా చైర్‌పర్సన్‌గా గట్ల శ్రీనివాస్

**- జిల్లా డైరెక్టర్‌గా పసుల శివనారాయణ నియామకం**
**- గీసుగొండ నేతలకు కీలక బాధ్యతలు అప్పగించిన**
**- ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ 303 గవర్నర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్**



మే 12 ప్రజా దివాస్

సామాజిక సేవలో అంకితభావంతో పనిచేస్తున్న గీసుగొండ ప్రాంత నేతలకు వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-303 లో కీలక బాధ్యతలు దక్కాయి. గట్ల శ్రీనివాస్‌ను వాకర్స్ ఇంటర్నేషనల్ వరంగల్ జిల్లా చైర్‌పర్సన్‌గా, పసుల శివనారాయణను వరంగల్ జిల్లా డైరెక్టర్‌గా నియమిస్తూ ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ 303 గవర్నర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకాలు 2026 జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా వాకర్స్ కార్యకలాపాల నిర్వహణ, విస్తరణకు సంబంధించిన పూర్తి బాధ్యతలు ఈ ఇద్దరికీ అప్పగించినట్లు గవర్నర్ పేర్కొన్నారు. ప్రజాసేవలో గట్ల శ్రీనివాస్, పసుల శివనారాయణ చూపిన నిబద్ధత, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్య చైతన్యం కోసం చేస్తున్న కృషిని గుర్తించి ఈ పదవులు ఇచ్చినట్లు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ వివరించారు. “ఆరోగ్యమే మహాభాగ్యం నడకతోనే ఆరోగ్యం” అనే నినాదంతో సంస్థ సేవలను ప్రతి గ్రామానికి తీసుకెళ్తామని వాకర్స్ ఇంటర్నేషనల్ వరంగల్ జిల్లా చైర్‌పర్సన్ గట్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ నియామకాలపై వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ 303 గవర్నర్ నిర్ణయాన్ని స్వాగతించారు. గట్ల శ్రీనివాస్, పసుల శివనారాయణలకు అభినందనలు వెల్లువెత్తాయి.

# నా ఇల్లు నాకు ఇప్పించి న్యాయం చేయండి

**- అంటూ రోదించిన దానమ్మ**




మే 12 ప్రజా దివాస్

సుమారు 40 ఏళ్లుగా నివాసం ఉంటున్న సొంత గూడు కళ్ల ముందే కబ్జాకు గురవడంతో ఓ వృద్ధురాలు తనకు న్యాయం చేయాలని రోడ్డుకెక్కింది. “నా ఇల్లు నాకు కావాలి” అంటూ బాధితురాలు బూదల దానమ్మ కాప్రా ఎమ్మార్వో కార్యాలయం ముందు మీడియా తో ఆవేదన వ్యక్తం చేశారు.

బాలాజీ నగర్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన దానమ్మ గత నాలుగు దశాబ్దాలుగా అక్కడే నివసిస్తున్నారు. అయితే, స్థానిక రాజకీయ పలుకుబడి ఉన్న బిఆర్ఎస్ (గతంలో టిఆర్ఎస్) నాయకులు ఆమె స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసినట్లు బాధితురాలు ఆరోపించారు. తాను నివసిస్తున్న ఇంటిని బలవంతంగా ఆక్రమించుకొని తనను నిరాశ్రయురాలిని చేశారని ఆమెకన్నీటిపర్యంతమయ్యారు తనకు జరుగుతున్న అన్యాయంపై బాధితురాలు మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని కలిసి మొరపెట్టుకున్నారు. దానమ్మ ఆవేదనను విన్న ఎంపీ వెంటనే స్పందించారు. ఎంపీ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కబ్జాదారులపై మే 5,నా కేసు నమోదైంది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేయాలని ఎంపీ సంబంధిత ఎమ్మార్వో పోలీసు అధికారులతో మాట్లాడారు. ఎమ్మార్వో కార్యాలయం ముందు దానమ్మ చేస్తున్న నిరసన స్థానికంగా చర్చనీయాంశమైంది. 40 ఏళ్లుగా ఉన్న ఇంటిని రాజకీయ నాయకులు కబ్జా చేయడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ జోక్యంతో కేసు నమోదైన నేపథ్యంలో, అధికారులు తక్షణమే స్పందించి ఆమె స్థలాన్ని ఆమెకు అప్పగించాలని దానమ్మ డిమాండ్ చేస్తున్నారు.”రాజకీయ అండదండలతో పేదల ఇళ్లను ఆక్రమిస్తే ఊరుకునేది లేదు. దానమ్మకు తక్షణమే న్యాయం జరగాలి.రేపన లక్ష్మణ్ జవహర్ నగర్ టిడిపి అధ్యక్షులు!

# గూడూరులో త్రాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



ముస్తాబాద్ /, మే 12 ప్రజా దివాస్

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో త్రాగు నీటి ఎద్దడి ఉన్నందున అంబేద్కర్ వద్ద ఉన్న బోరు బావిలో 5 హెచ్ పి పంపు కొత్త మోటార్ బిగించి గ్రామ ప్రజలకు త్రాగు నీరు అందించిన గ్రామ సర్పంచ్ చీటి సునీత వెంకటనర్సింగ రావు ఉపసర్పంచ్ తాటాకర్ల ప్రభాకర్ వార్డ్ సభ్యులు ఎదునూరి శ్రీలత శ్రీనివాస్ చాకలి బాబు గ్రామ యూవకులు వంగూరి దిలీప్ మెరుగు వెంకటేష్ జాంపెల్లి హరీష్ గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# అక్రమాలకు పాల్పడుతున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధికారులు

**- ఆందోళన వ్యక్తం చేస్తున్న మొక్కజొన్న రైతులు**




మే 12 ప్రజా దివాస్

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్లో ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. మొక్కజొన్న ధాన్యాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారు కొనుగోలు చేస్తూ రైతులకు ఉచితంగా ఇవ్వాల్సిన గన్ని బ్యాగులను ఇవ్వకపోవడంతో రైతులు బయటి నుంచి ఒక్కో గన్ని బ్యాగ్ 30 రూపాయలు వెచ్చించి ధాన్యాన్ని నింపడం జరుగుతుంది. అదేవిధంగా ధాన్యాన్ని కొనుగోలు చేసే సమయంలో హమాలికి ఇవ్వవలసిన కూలీ డబ్బులను కూడా రైతు నుండి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసే సమయంలో వాటికి సంబంధించిన అన్ని రకాల సదుపాయాలను ఉచితంగా ఇస్తామని ప్రచారం చేశారని ఇప్పుడు మాత్రం ఏమి ఉచితంగా ఇవ్వడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు పూర్తి వివరాలు సేకరించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రజా ప్రతినిధులు కోరారు. రైతుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వును సందర్శించిన అంతర్జాతీయ దౌత్య ప్రతినిధులు

**– పులుల సంరక్షణ చర్యలపై ప్రశంసల వర్షం**

మే 12 ప్రజా దివాస్

తెలంగాణ అటవీ శాఖ మరియు విదేశాంగ మంత్రిత్వ శాఖ హైదరాబాద్ బ్రాంచ్ సెక్రటేరియట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిగ్ క్యాట్ సంరక్షణ వర్క్‌షాప్‌లో భాగంగా వివిధ దేశాల నుండి వచ్చిన కాన్సులేట్ జనరల్స్ మరియు దౌత్య ప్రతినిధులు ఈరోజు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను సందర్శించి జంగిల్ సఫారీలో పాల్గొన్నారు. ప్రతినిధులు మన్ననూర్ జంగిల్ రిసార్ట్‌లో నిన్న రాత్రి విడిది చేసి ఈరోజు ఉదయం 6 గంటలకు సఫారీకి వెళ్లారు. సఫారీ సందర్భంగా



అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లోని సహజ అటవీ అందాలు, జీవ వైవిధ్యం, వన్యప్రాణుల సంరక్షణ చర్యలను చూసి వారు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ అటవీ శాఖ చేపడుతున్న పులులు మరియు ఇతర వన్యప్రాణుల సంరక్షణ, హాబిటాట్ మేనేజ్‌మెంట్, ఎకో రిస్టోరేషన్ కార్యక్రమాలు, కమ్యూనిటీ భాగస్వామ్య చర్యలను ప్రతినిధులు అభినందించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ శ్రీమతి ప్రియాంక వర్గీస్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫీల్డ్ డైరెక్టర్ శ్రీ సునీల్ ఎస్ హిరామత్, నాగర్‌కర్నూల్ డీఎఫ్ఓ శ్రీ రేవంత్ చంద్ర, అమ్రాబాద్ ఎఫ్ డి ఓ శ్రీ రామ్మూర్తి , ఎఫ్ డి ఓ రామ్మోహన్, రేంజ్ అధికారులు మరియు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్శన ద్వారా అంతర్జాతీయ ప్రతినిధులకు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో అమలు చేస్తున్న వన్యప్రాణి సంరక్షణ చర్యలు మరియు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలపై అవగాహన కల్పించబడింది.

# టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ కి ఘన స్వాగతం పలికిన ఇనగాల

**– డీసీసీ అధ్యక్షులు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

మే 12 ప్రజా దివాస్



ముస్త్యాలపల్లిలో వైభవంగా ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రారంభోత్సవం ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హనుమకొండ జిల్లా దామెర మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో మంగళవారం శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ఠాపన మరియు ప్రారంభోత్సవ వేడుకలకు గ్రామానికి చెందిన ప్రముఖ నాయకులు బొల్లం లక్ష్మణ్ ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కి హనుమకొండ డీసీసీ అధ్యక్షులు కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటమోకు దెబ్బ గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా ఎర్రం వేణుగోపాల్ గౌడ్...





మే 12 ప్రజా దివాస్

గంభీరావుపేట మండలం మోకు దెబ్బ గౌడ సంఘం మండల అధ్యక్షుడుగా మంగళవారం ఎర్రం వేణుగోపాల్ గౌడ్ ను న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు లచ్చుల శ్రీనివాస్ గౌడ్ నియమించారు. మంగళవారం రోజు నుండి గంభీరావుపేట మండల మోకు దెబ్బ గౌడ అధ్యక్షుడు గా నియమితులయ్యారని సంఘం కట్టుబాట్లకు కట్టుబడి ఉండాలని జిల్లా అధ్యక్షుడు లచ్చులగారి శ్రీనివాస్ గౌడ్ మండలాధ్యక్షుడు ని కోరారు. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సమాన్మయంతో అందరి సహకారంతో ముందుకు నడవాలని తెలిపారు, మండల అధ్యక్షుడు ఎర్రం వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను మండలాధ్యక్షుడుగా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు కి కృతజ్ఞతలు తెలిపారు.

# జోగిపేట బస్టాండ్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు

**– ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి హాజరైన ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు నారాయణ**



మే 12 ప్రజా దివాస్

ఆందోల్ నియోజకవర్గం లోని జోగిపేట మున్సిపాలిటీలో ఈరోజు తెలంగాణ ముదిరాజ్ సామాజీక చైతన్య సొసైటీ ద్వారా జోగిపేట బస్టాండ్ లోపల చల్లటి చలివెంద్రాన్ని తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర నాయకులు నారాయణ ముదిరాజ్ గారు ఏర్పాటు చేయడం నాతో చలివెంద్రాన్ని ప్రారంభింప చేయడం సంతోషం కరమైన విషయం ఈ కార్యక్రమం లో బాయికాడి భూమయ్య, డాకూరి రఘునాథ్, మానయ్య, అబ్బాస్, నజీర్,చోటు, బస్టాండ్ లో ప్రయాణికులు ఆర్టీసీ డ్రైవర్ లు కండక్టర్ లు కార్మికులు ఈ తరుణములో దడ పుట్టిస్తున్న ఎండలకు తట్టుకునే పరిస్థితి లేనటువంటిది అందుకే బాగా ఆలోచించి ఎవ్వరు కూడా వేసవికాలము లో దప్పికకు ఎవ్వరు కూడా ఇబ్బంది పడకుండా చలి వెంద్రాన్ని ఏర్పాటు చేశారు నారాయణ సార్ గారు ఆయనకు ధన్యవాదములు కృతజ్ఞతలు

# నీట్ పరీక్ష రద్దు కావడం అత్యంత దురదృష్టకరం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



మే 12 ప్రజా దివాస్

తెలంగాణలో సుమారు 70 వేల మంది, దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మందికిపైగా విద్యార్థులు ఈసారి నీట్ రాసి.. ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారు. వారి భవిష్యత్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఇబ్బందుల్లోకి నెట్టింది. నీట్ నిర్వాహణలో ఎన్‌టీఏ పూర్తిగా విఫలమైంది. గతంలో జరిగిన ఘటనల నుంచి నేర్చుకుని, పకడ్బందీగా పరీక్ష నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించింది. ఎన్‌టీఏ నిర్లక్ష్యం 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌కు ప్రమాదకరంగా పరిణమించింది. పరీక్ష రద్దు కావడంతో ఎంతో మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మనోవేదనకు గురవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా సరియైన రీతిలో స్పందించి.. ఇంత పెద్ద తప్పిదానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది.

# హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొని ప్రత్యేక

**పూజలు నిర్వహించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

మే 12 ప్రజా దివాస్



వనపర్తి మున్సిపాలిటీలో మంగళవారం రోజు హనుమాన్ జయంతి సందర్భంగా పలు(చింతల హనుమాన్,నాగవరం ఆంజనేయ స్వామి ఆలయం)హనుమాన్ దేవాలయాలలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కలియుగ శక్తి మానవ మనుగడకు స్ఫూర్తి ఆంజనేయ స్వామి అని అన్నారు అందుకే ఆంజనేయ స్వామి గుడి లేని గ్రామం ఉండదని అత్యంత విశ్వాసం ప్రజలలో భక్తి శ్రద్ధలు ఇందుకు నిదర్శనం అని అన్నారు. చింతల హనుమాన్ దేవాలయము మరియు నాగవరం ఆంజనేయ దేవాలయములో భక్తుల ఆహ్వానం మేరకు ఆంజనేయ స్వామినీ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతల హనుమాన్ దేవాలయములో నిరంజన్ రెడ్డి శ్రీ రామలింగేశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించినారు. నిరంజన్ రెడ్డికి వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల. అశోక్, కౌన్సిలర్ మురళీ సాగర్, పెద్దముక్కల. రవి, బొబ్బిలి. ప్రేమ్ కుమార్, వెంకటేశ్వర గౌడ్, తోట. శ్రీను తదితరులు ఉన్నారు.

# కామారం గ్రామంలో చలివేంద్రం ప్రారంభం



మే 12 ప్రజా దివాస్


ఆత్మకూరు మండలం కామారం గ్రామం లో వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కల్పించే ఉద్దేశంతో కామారం గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తోట లక్ష్మీ కుమారస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మండుతున్న ఎండల నేపథ్యంలో గ్రామ ప్రజలు, ప్రయాణికులు దాహార్తిని తీర్చుకునేందుకు చల్లని తాగునీరు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి పాలక మండలి సభ్యుల సహకారంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ వేసవికాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సర్పంచి గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, మృత్యుంజయంను కలిసిన కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య

మే 12 ప్రజా దివాస్



కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆకుల నరసయ్య ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ డిసిసి అధ్యక్షుడు మృత్యుంజయం ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పూల మొక్కలు అందించి శాలువాలతో సత్కరించారు. వేములవాడలో ఆది శ్రీనివాసు, కరీంనగర్లో సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, గంభీరావుపేట్ లో మృత్యుంజయంను కలిశారు. తన నియమాకానికి సహకరిందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన నరసయ్యకు ఆది శ్రీనివాసు నరేందర్ రెడ్డి, మృత్యుంజయం అభినందనలు తెలిపారు. రైతులకు అత్యుత్తమ సేవలందిస్తూ మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని ఏ ఆపద వచ్చినా ముందుండి పని చేయాలని పేర్కొన్నారు.




# వారణాసికి బయలుదేరుదాం

## హీరోయిన్ ప్రియాంక ఆసక్తికర పోస్ట్





ఎస్ఎస్ రాజమౌళి -మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా 'వారణాసి బయలుదేరుదాం'అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియాంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటింగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027 లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# 2027 డిసెంబర్‌కు కల్కి-2 విడుదలకు ప్లాన్




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, వైవిధ్యభరిత దర్శకుడు నాగ్ అశ్విన్ కలయికలో వచ్చిన కల్కి 2898 ఎడి భారతీయ సినిమా స్థాయిని ప్రపంచవ్యాప్తంగా మరోస్థాయికి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ విజువల్ వండర్ ఇప్పుడు రెండో భాగంతో మరింత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుందనే వార్తలు అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి.మొదటి భాగం ముగింపులో వచ్చిన ట్విస్టులు, ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఎలివేషన్స్, కమల్ హాసన్ ఎంట్రీ ప్రేక్షకుల్లో భారీ ఉత్కంఠను రేకెత్తించాయి. దీంతో ఇప్పుడు అందరి దృష్టి 'కల్కి 2'పైనే ఉంది.తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని 2027 డిసెంబర్ నాటికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. భారీ స్థాయిలో ఉండే విజువల్ ఎఫెక్ట్స్, సీజీఐ పనుల కోసం ఎక్కువ సమయం అవసరమవుతుండటంతో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో భారతీయ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ ప్రాజెక్ట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే సీక్వెల్‌కు సంబంధించిన సుమారు 30 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్స్‌లో అమితాబ్ బచ్చన్,కమల్ హాసన్ లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రభాస్ ప్రస్తుతం 'స్పిరిట్', 'ఫౌజీ' వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నప్పటికీ, వచ్చే ఏడాది ప్రారంభంలో 'కల్కి 2' కీలక షెడ్యూల్స్‌లో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. మేకర్స్ ప్రణాళిక ప్రకారం 2027 ఏప్రిల్ నాటికి మొత్తం షూటింగ్ పూర్తి చేసి, ఆ తర్వాతి నెలలను పూర్తిగా పోస్ట్ ప్రొడక్షన్ పనులకే కేటాయించనున్నట్లు టాక్ వినిపిస్తోంది.ఈ సీక్వెల్‌లో ప్రభాస్ పోషిస్తున్న భైరవ, కర్ణ పాత్రలకు మరింత ప్రాధాన్యం ఉండనుందని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రభాస్, కమల్ హాసన్ మధ్య జరిగే పవర్‌ఫుల్ పోరాట సన్నివేశాలు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి భాగం కేవలం కథకు పరిచయం మాత్రమేనని, అసలు యుద్ధం రెండో భాగంలోనే ప్రారంభమవుతుందని దర్శకుడు నాగ్ అశ్విన్ ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. దీంతో 'కల్కి 2'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. అన్ని అనుకున్నట్లే జరిగితే 2027 డిసెంబర్‌లో 'కల్కి 2' ప్రపంచవ్యాప్తంగా భారీ సంచలనం సృష్టించడం ఖాయమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.



# ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైనదే

## నటి త్రిష ఆసక్తికర పోస్ట్

ఫిల్మ్ స్టార్ త్రిష తన సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైందే అని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు పెట్టారు. నీలిరంగు చీరలో త్రిష ఆకట్టుకున్నది. తమిళనాడు సీఎంగా ఆదివారం విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ ఈవెంట్‌కు ఈసారీలోనే ఆమె హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన త్రిష సోమవారం తన సోషల్ మీడియా పోస్టుతో తన భావోద్వేగాన్ని మరింత స్పష్టంగా వ్యక్తం చేశారు. చెన్నై నెహ్రూ స్టేడియంలో సందడి చేసిన నటి త్రిష.. తన పోస్టులో ప్రేమ గొప్పతనాన్ని వ్యక్తం చేశారు. రకరకాల స్టిల్స్‌తో దిగిన ఫోటోలను పోస్టు చేసిన త్రిష.. ప్రేమ ఎప్పటికీ గట్టిగానే వ్యక్తం అవుతుందన్న అభిప్రాయాన్ని ఆ పోస్టులో రాశారు. ద లవ్ ఈజ్ ఆల్వేస్ లౌడర్ అన్న క్యాషన్ ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. ఆ పోస్టులో తన స్టయిలిస్ట్ బృందానికి ఆమె థ్యాంక్స్ కూడా చెప్పింది.

# నేను చేసే సినిమాల్లో కథే హీరో: సమంత

ఇకపై ఎలాంటి చిత్రాలలో నటించాలనేది.. కథతో పాటు అందులోని పాత్రే నిర్ణయిస్తుందంటోంది కథానాయిక సమంత. ఇటీవల జరిగిన ఓ మ్యాగజైన్ కవర్ షూటింగ్ సమయంలో ఎదురైన ప్రశ్నలకుగానూ సమంత తన పాత్రల ఎంపిక గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "నేను చేసే సినిమాల్లో కథే హీరో అవుతుంది. కథ.. నిర్మాత, నటీనటుల కంటే గొప్పది. సమాజంలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం ఉండాలని కోరుకుంటున్నాను. సినిమాలు చూస్తున్న మహిళలు వాటిలోని పాత్రలతో మమేకమవ్వగలగాలి. తమను కూడా గుర్తించారని వారు భావించేలా అవి ఉండాలి. ఇకపై అలాంటి చిత్రాల్లోనే భాగం కావాలనుకుంటున్నాను.కామెడీ, యాక్షన్ తరహాలో నేను వేరు వేరు చిత్రాలలో చేశాను కానీ, రెండు ఒకేసారి చేయలేదు. సాధారణంగా ఒక సినిమాలో నాయిక ప్రధాన పాత్రలో నటించినప్పుడు దానికి ఎప్పుడూ కొంత సామాజిక కోణం జోడించి ఉంటుంది. అది సినిమాను గంభీరంగా చేస్తుంది. మేము సాధారణ భావనలకు దూరంగా ఉండి 'మా ఇంటి బంగారం' చిత్రాన్ని అత్యంత వినోదాత్మకంగా, కుటుంబం మొత్తం ఆస్వాదించేలా తీర్చిదిద్దాం" అని అంది. సమంత 'మా ఇంటి బంగారం' సినిమా జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# విశ్వంభర మూవీ పై భారీ అంచనాలు

## రెండు పార్టులుగా విడుదల అంటూ పుకార్లు




మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న భారీ సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభరపై మరోసారి సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ మొదలైంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నారనే వార్తలు ఇటీవల వైరల్‌గా మారాయి. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో త్రిష కథానాయికగా నటిస్తోంది. చాలా కాలం క్రితమే విడుదల కావాల్సిన ఈ సినిమా, పలు కారణాలతో వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. ముఖ్యంగా ప్రస్తుతం టాలీవుడ్‌లో సీక్వెల్స్ ట్రెండ్ బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో, 'విశ్వంభర'ను కూడా రెండు భాగాలుగా తీసుకురావాలని మేకర్స్ ఆలోచిస్తున్నారనే ప్రచారం జోరందుకుంది. అయితే ఈ వార్తలపై దర్శకుడు వశిష్ట తాజాగా స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. 'రెండు పార్ట్స్‌గా వస్తున్న విశ్వంభర' అంటూ సోషల్ మీడియాలో వచ్చిన ఓ పోస్టుకు స్పందించిన ఆయన.. 'అవునా.. నిజమా?' అంటూ వెటకారంగా రిప్లై ఇచ్చారు. దీంతో ప్రస్తుతం ఈ సినిమా రెండు భాగాలుగా విడుదలయ్యే ఆలోచన లేదనే విషయం స్పష్టమైంది. ఇక సినిమా షూటింగ్ దాదాపు పూర్తయినప్పటికీ, విడుదల మాత్రం ఇంకా ఆలస్యమవుతోంది. దీనికి ప్రధాన కారణం భారీ స్థాయిలో జరుగుతున్న విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ పనులేనని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా మొత్తం విజువల్ ఫాంటసీ ప్రపంచం నేపథ్యంలో తెరకెక్కుతుండటంతో, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదనే ఉద్దేశంతో మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని సమాచారం. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి స్వయంగా వీఎఫ్ఎక్స్ పనులను పర్యవేక్షిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రేక్షకులకు సరికొత్త విజువల్ అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతి ఫ్రేమ్‌పై జాగ్రత్తలు తీసుకుంటున్నారట. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్నారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కోసం 'హను-మాన్' ఫేమ్ గౌర హరిని కూడా రంగంలోకి దింపినట్లు సమాచారం. మొత్తానికి 'విశ్వంభర' సాధారణ ఫాంటసీ చిత్రం కాకుండా, తెలుగు ప్రేక్షకులకు భారీ విజువల్ విందుగా నిలవబోతుందనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# విజయ్ పై ప్రియాంక వ్యాఖ్యలు వైరల్



గ్లోబల్ స్టార్‌గా ఓ వెలుగు వెలుగుతున్న ప్రియాంక చోప్రా సినీ ప్రయాణం ప్రస్తుత తమిళ సిఎం, హీరో విజయ్‌తో మొదలైంది. విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, ఆయన గురించి గతంలో ప్రియాంక చోప్రా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ అవుతున్నాయి. 2002లో విడుదలైన తమిజన్ సినిమాతో ప్రియాంక చోప్రా సినీ పరిశ్రమలో అడుగుపెట్టారు. ఈ చిత్రంలో విజయ్ హీరోగా నటించగా, ప్రియాంక హీరోయిన్‌గా కనిపించారు. అప్పట్లో కొత్తగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రియాంకకు తమిళ భాష కూడా తెలియదట. ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నాకు అప్పట్లో తమిళం అస్సలు రాదు. డైలాగులను కాగితంపై రాసుకుని బట్టీ పట్టి చెప్పేదాన్ని. సినిమాల షూటింగ్ ఎలా జరుగుతుంది? సెట్స్‌లో పరిస్థితులు ఎలా ఉంటాయి? అనే విషయాలపై కూడా పెద్దగా అవగాహన లేదు. థియేటర్‌లో సినిమాలు చూడడమే నాకు తెలిసిన అనుభవం అంటూ గుర్తుచేసుకున్నారు. అయితే 'తమిళన్' షూటింగ్ సమయంలో విజయ్‌కు ఉన్న అభిమాన గణాన్ని చూసి తాను పూర్తిగా ఆశ్చర్యపోయానని ప్రియాంక తెలిపారు. షూటింగ్ జరుగుతున్న ప్రదేశాలకు వందలాది అభిమానులు వచ్చేవారని, సెట్స్‌లోకి రావడానికి కూడా పోటీ పడేవారని చెప్పారు. విజయ్ డ్యాన్స్ చేస్తున్నా, డైలాగులు చెబుతున్నా అభిమానులు ఆయననే చూస్తూ ఉండేవారు. ఆ క్రేజ్ చూసి నేను షాక్ అయ్యాను. ప్రజలు విజయ్‌ను దేవుడిలా ఆరాధిస్తున్నారనే భావన నాకు కలిగింది అంటూ ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇక ప్రియాంక చోప్రా తల్లి మధు చోప్రా కూడా గతంలో విజయ్ వ్యక్తిత్వంపై ప్రశంసలు కురిపించారు. షూటింగ్ సమయంలో విజయ్ ప్రియాంకను ఎంతో గౌరవంగా చూసుకునేవారని, కొత్త హీరోయిన్ అయినప్పటికీ ఎంతో సహకరించారని తెలిపారు. మొదట్లో విజయ్‌తో సమానంగా డ్యాన్స్ చేయడం ప్రియాంకకు కాస్త కష్టంగా అనిపించిందని, కానీ ఆమె కఠిన సాధనతో తన ప్రతిభను నిరూపించుకుందని చెప్పారు. అలాగే 'తమిళన్' సినిమా అనుభవమే ప్రియాంకను నటనను పూర్తి స్థాయి కెరీర్‌గా ఎంచుకునేలా ప్రేరేపించిందని వెల్లడించారు. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన 'తమిళన్' సినిమా విడుదలైన తర్వాత మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా ప్రియాంక చోప్రాకే కాకుండా దర్శకుడు మజీత్‌కు కూడా తొలి చిత్రం కావడం విశేషం.